# దేవుని ఎన్నిక మరియు న్యాయము

## God's Choice and Justice

**పాఠ్యోద్దేశము:** ప్రజలందరికి దేవుని కరుణ అవసరమైయున్నది గనుక ఆయన చర్యలో ఏ విధమైన దుర్నీతిలేదని తెలియజేయుట.

**లేఖనము :** రోమా 9:14-10:4.

## ఉపోద్ఘాతము

*కాగా (ఇది) పొందగోరువాని వలననైనను, ప్రయాసపడువాని వలననైనను కాదు గాని, కరుణించు దేవునివలననే అగును.* రోమా 9:16.

పైనున్న లేఖనంలో "ఇది" అనే పదము ఈ లోకమును మానవాళిని సృజించడంలో ఉన్న దేవుని నిత్యత్వపు ఉద్దేశాన్ని కలిగియుంది. గమనిక: "ఇది" అనే పదం తెలుగు బైబిలులో లేదు, కాని ఇంగ్లీషు బైబిలులో ఉన్నది; కాబట్టి పాఠకుల ప్రయోజనార్థం పదాన్ని వాడటం జరిగింది. దేవునికి ఒక ఉద్దేశము ఉందనే విషయాన్ని గ్రహించ లేనంతగా సృష్టిపట్ల దేవునికున్న సంకల్పాన్ని లోకం పట్టించుకోలేదు. లోకము కొరకైన ఉనికి మరియు తమ కొరకైన ఉనికి పట్ల ఉన్న ఇతర ఉద్దేశాలను వారు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారు.

దేవుడ్ని గుర్తించే మత సంబంధమైన ప్రజలు సృష్టి కొరకైన ఆయన ఉద్దేశాన్ని ఎరుగరు. ఇట్టివారు ఆయన ఉద్దేశాన్ని నెరవేర్చుటకై ఆయన ప్రణాళికను జరిగించుటకు ఆయన ఎన్నికలో కట్టుబడియుండలేరు. కొంతమంది దేవుని చిత్తాన్ని కాకుండా తమ చిత్తాన్ని అనుసరించి తమ స్వంత ఉద్దేశాలను నెరవేర్చుటకు ప్రయత్నిస్తారు (రోమా 10:3). సాధారణగా మానవుని ఉద్దేశాలు స్వగర్వమును కలిగియుంటాయి. వారు దేవుని వలన కలిగే మెప్పును కాకుండా మనుష్యుల వలన కలిగే మెప్పును బట్టి తాము స్వంతంగా సాధించిన వాటి విషయంలో మహిమను కోరుకుంటారు (యోహాను 5:44).

ఇశ్రాయేలీయులు తమ నిత్యత్వపు ఉనికిని గూర్చిన దేవుని ఉద్దేశాన్ని వారి శారీరక జన్మ ద్వారా తెలుసుకోలేదు (యోహాను 1:6-11). వారు తమ స్వంత ఉద్దేశాలకు సంబంధించి బలమైన భావాలను కలిగియున్నారు. వారు యెహోవా దేవుడ్ని నమ్మారు. వారి ఉద్దేశాలు దేవుని ఉద్దేశాలని వారనుకొన్నారు. వారి ఉద్దేశాలలో జాతి గర్వము మరియు వ్యక్తిగత గర్వము ఉన్నది. గర్వము వ్యక్తిగత క్రియలపై ఆధారపడియుండగా దేవుని ఉద్దేశమని వారు తలంచిన దానిని తమ క్రియల చేత నెరవేర్చటానికి ప్రయత్నించారు (రోమా 9:32). భౌతిక ఇశ్రాయేలుతోను, అలాగే భౌతిక లోకంతోను ఉన్న నిజమైన సమస్య ఏమిటంటే మానవాళి కొరకైన దేవుని అనాది సంకల్పం వారికి తెలియదు. అందుచేత, వారు సాతాను చీకటి లోకంలో నివసిస్తారు (అపో. కార్య. 26:18).

## పాఠము

ఇవ్వబడిన వాక్యభాగమునందు పౌలు ఆలోచనా సరళిని అనుసరించాలనే మన ప్రయత్నంలో అతని పత్రికలో అతడు ఏమి చెప్పాడు ఎందుకు చెప్పాడు అనే వాటిని గూర్చి మనం ఆలోచించాలి. పదహారవ వచనంలో మొదటి సంగతి ఏమిటంటే దేవునికి మనుష్యుల సహాయము అక్కరలేదు. ప్రజలకు దేవుని కరుణ కావాలి. మన వాక్యభాగపు ముగింపులో "శరీర సంబంధమైన సంతానపు" ఇశ్రాయేలు, క్రియలు చేయడం ద్వారా వచ్చే నీతిని వెదికారని పౌలు చెప్పుట మనం కనుగొంటాము. వారు గర్వమనే దానితో సమస్యను కలిగియున్నారు. వారి వైఖరి ఇలా ఉంది: ఈ పనిని మాకుగా మేము స్వంతంగా చేయగలము. మేము అబ్రాహాము సంతానమైయున్నాము (లూకా 3:8). మహిమ కోసం అంగీకరింపబడే ప్రమాణాలను పొందకోలేని ప్రజలకు గర్వము ఒక సమస్యగా ఉంటుంది. ప్రాముఖ్యంగా వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కానప్పుడు ఇది మరి ఎక్కువైన సమస్యగా ఉంటుంది (రోమా 10:2).

కాబట్టి, మన వాక్య భాగంలో పౌలు ఆలోచనా పద్ధతిని అనుసరించుటకై దేవుడు దానిని మోషేకు వ్యక్తపరచినట్లుగా మనం దేవుని దృష్టి నుండి ప్రారంభిద్దాము.

*ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును, ఎవని యెడల జాలి చూపుదునో వాని యెడల జాలి చూపుదును.* రోమా 9:15.

దేవుని యొక్క ప్రకటన, తమ స్వంతంగా చేయాలని ప్రయత్నించు ప్రజల ఆలోచనా విధానాలతో కలువదు. స్వనీతిపరులైన ప్రజలు ఇలాంటి ప్రకటనను పూర్తి విరోధమైనదిగాను, విలువలేనిదిగాను లేదా డంబముతో కూడినదిగాను తలంచవచ్చు. ఈ క్రింద ఉన్న ప్రకటన సందేహం లేకుండా "ఒంటె వెన్నును విరచిన గడ్డిపూస" వంటిదిగా ఉండును:

*కావున ఆయన ఎవనిని కనికరింప గోరునో వానిని కనికరించును. ఎవనిని కఠినపరచగోరునో వారిని కఠినపరచును.* రోమా 9:18.

దేవుడు ఎవని మీద కనికరము చూపాలో నిర్ణయించడం మాత్రమే కాదు కాని ఆయన కోరుకుంటే ఎవని మీద కరుణ చూపకూడదో నిర్ణయము తీసుకొని, ఆ మనుష్యులను కఠినపరచి వాడుకొనగలడు. అపొస్తలుడైన పౌలు ప్రత్యుత్తరముగా ఈ ప్రశ్నను వేయుదురని ముందే తలంచాడు: "అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించినవాడెవడు? ఆయన ఇకను నేరము మోపనేల?" (9:19).

పౌలు వెల్లడించాలని గట్టిగా ప్రయత్నిస్తున్న సంగతి దగ్గరకు అతడ్ని ఈ ప్రశ్న తీసుకొని వచ్చినట్లు కనబడుతుంది. **దేవుడు సర్వాధికారి. దేవుడు కుమ్మరి మరియు మానవుడు మంటి** అని చెప్పుటను బట్టి సర్వాధికారమును గూర్చిన సంగతిని అతడు ఉదహరిస్తున్నాడు. మన్ను రూపించువానితో వాదము చేయదు.

మరొక ప్రక్క, కుమ్మరి మన్ను లేకుండా తన ఉద్దేశాన్ని నెరవేర్చలేడు. మానవాళి దేవుని మన్నైనందుకు సంతోషముగా ఉంటారు. ఎందుకంటే మన కొరకైన రూపం ముందుగానే నిర్ణయించబడింది. ఆయన మనల్ని ఎందుకు, ఎలా సృష్టించాడు అనే విషయమై దేవుడు తన స్వంత ఉద్దేశాన్ని కలిగియున్నాడు. మానవుడు తన స్వంత ఎన్నికను బట్టి మహిమ నుండి పతనమయ్యాడు. మానవుడు దేవునికి అవిధేయుడయ్యెను. దేవుడు కరుణగలవాడు. దేవుడు ఎవరిని కరుణించాలని కోరిక కలిగియుండెనో వారిపై ఆయన కరుణ కలిగియుండుట ఆయనకు సరియైనదే. అయితే అదే ప్రకారం ఎవరిని కఠినపరచాలని కోరుకుంటే వారిని కఠినపరచుట ఆయనకు సరియైనది కాదా? అవును, ఆయనకు ఆ హక్కు ఉంది. దేవునికి ఈ హక్కు ఉందనే సంగతిని మానవాళి తప్పక అర్థంచేసుకోవాలి. ఆయన సర్వాధికారము ఆయనకు ఈ హక్కునిస్తుంది. అదే సమయంలో ఆయన మనల్ని ప్రేమిస్తున్నాడని మరియు ఆయన నీతిమంతుడని క్రైస్తవులకు తెలుసు. క్రియల మూలంగా జీవిస్తున్న యూదులు ఈ స్థాయిలో దేవునియందలి విశ్వాసాన్ని కలిగియుండలేదు.

దేవుని యొక్క సార్వభౌమత్వము మన మనస్సులలో స్థాపించబడిన అనుభూతితో మనం 19వ వచనంలో ఉన్న ప్రశ్న యొద్దకు తిరిగివెళ్దాం. "అట్లయితే ఆయన చిత్తము ఎదిరించిన వాడెవడు? ఆయన ఇకను నేరము మోపనేల?" ఈ ప్రశ్నలకు వ్యక్తిగతంగా జవాబు చెప్పవలసిన అవసరముందా? దేవుడు మనలో నేరమును కనుగొనగలడా? అవును, ఆయన కనుగొనగలడు. ఆయన చిత్తాన్ని మనం ఎదిరించితిమా? అవును ఎదిరించాము. యేసుక్రీస్తు తప్ప పరిపక్వత కలిగి నివసించిన ప్రతి ఒక్కరి విషయంలో ఇది నిజం కాదా? ఇందువలననే అందరియెడల కరుణ చూపవలెనని దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు (రోమా 11:32).

దేవుని కరుణ మనకవసరమనే వాస్తవం మనము దేవుని ఉగ్రతకు పాత్రులమని కూడా ప్రకటించుచున్నది. దేవుని బట్టి ఎటువంటి అన్యాయము ఫరోకు చేయబడలేదు. అతడు దైవచిత్తాన్ని ఎదిరించాడు. అవిధేయతా స్థితిలో మూయబడియుండుటకు అతడు తిరస్కరించాడు; కాబట్టి, దేవుడు తన శక్తిని కనుపరచుటకు అతడ్ని వాడు కొన్నాడు. కొన్ని సమయాలలో, ఆయన కరుణను తిరస్కరించిన కొంతమంది మనుష్యుల హృదయాలను కఠినపరచుటకు దేవుడు ఎన్నుకున్నాడు. ఆయన తనశక్తిని మహిమను "కరుణాపాత్ర ఘటములకు కనపరచుటకు" వారిని ఉపయోగించాడు. (రోమా 9:23).

ఈ సంగతినొద్ద పౌలు రెండు పాత్రలు లేదా దేవుని ఎన్నిక యొక్క పాత్రలు అను దృక్పథాన్ని పరిచయంచేస్తున్నాడు. దేవుని చేత ఒకరు నాశనము కొరకు సిద్ధపరచ బడినవారు. మరొకరు మహిమ కొరకై ముందుగా సిద్ధపచబడినవారు. వీటిలో దేనిని మానవాళి సిద్ధపరచలేదు. దేవుడు దీనిని ముందుగానే చేసాడు, అంటే రెండింటిలో దేనిలో ఉండాలో మానవులు ఎన్నుకొనే కాలానికి ముందే మానవాళి కొరకు సిద్ధపరచ బడినాయి. మానవాళి యొక్క స్వంత ఎన్నిక అనేది అతడ్ని లేదా ఆమెని రెండు పాత్రలలో ఒక దానికి సంబంధించిన వారిగా చేస్తుంది. ఆ రెండు పాత్రలే -కరుణ మరియు ఉగ్రత.

దేవుడ్ని బట్టి ఎవ్వరికిని అన్యాయము జరుగలేదు. దేవుని ఉగ్రత క్రింద నిలిచి యున్న ప్రజలంతా ఆ ఉగ్రతకు పాత్రులు. దేవుని కృపను ఆనందిస్తున్న క్రైస్తవులంతా ఆయన కృపకు పాత్రులు కారు. అయితే వారి విశ్వాసమును ఆధారం చేసుకొనిన దేవుని కరుణను బట్టి ప్రజలకు దేవుని నీతి దానము లభిస్తుంది. ప్రజలు దేవుని కరుణను స్వీకరించకుండా తిరస్కరించడాన్ని బట్టి దేవుని ఉగ్రత మానవాళి పైకి వస్తుంది.

ఒక పరిస్థితి యొక్క చివరి ఫలితాన్ని దేవుడు తెలుసుకోగలడు అయినాసరే మానవుని స్వేచ్ఛను దేవుడు తీసివేయలేదని మనం అర్థం చేసుకోవాలి. "ఆదాము నందున్న" మనుష్యునికి పాపముతో సమస్య ఉంది. ఇది దేవుడ్ని ప్రేమలో కదిలించింది, మరియు ఆయనకు ముందుగా తెలిసిన కార్యక్రమమును తెలియ జేయునట్లు, కరుణపై మానవాళి కోసం ముందుగా నిర్ణయించునట్లు దేవుడ్ని కదిలించింది (రోమా 8:28, 11:32). ఈ సమయంలో ఉగ్రతా పాత్రలుగా నుండుటకై కోరుకొనినవారు తీర్పు దినమున ఉగ్రతా పాత్రలుగా ఉంటారు. వారు మారుమనస్సు నొంది దేవుని చిత్తానికి విధేయులుగా మారునంతవరకు వారు ఉగ్రతా పాత్రలుగానే ఉంటారు.

ముందుగా నిర్ణయింపబడిన కరుణా పాత్రల బృందములో ప్రజలు ఎలా చేరగలరు? మన వాక్య భాగంలో అన్యులు చేసినట్లు మనం చేయగలము. వారు యేసుక్రీస్తు వ్యక్తిత్వమునందు దేవుని నీతి దానమును అంగీకరించారు. యూదులు ఒక జాతిగా, సీయోను రాయియైన యేసు పట్ల తొట్రిల్లిరి. వారు ఉగ్రతా పాత్రలుగానే మిగిలిపోతారు. కొంతమంది అన్యులు ఆ రాతిని దేవుని కోసం ఫలభరిత జీవితాలను కట్టుకోడానికి మూలరాయిగా ఉపయోగించారు.

అన్యులెల్లప్పుడును వాగ్దాన సంబంధమైన పిల్లలైయున్నారు (ఆది. 12:1-3). మనలో కొంతమంది క్రొత్తజన్మను దేవుని నీతిని విశ్వాసమూలమున కనుగొన్నాము గనుక మనం దేవునితో సమాధానాన్ని కలిగియుండగలము (రోమా 5:1,2). దేవుడు వాగ్దానం చేసిన పరిశుద్ధాత్మను మనం పొందగలుగుటకు ఇదొక్కటే మార్గము. మనం ఆయన కుమారుని సారుప్యమును పొందుటకు ఆయన నడిపింపు మరియు ఇతర ఆశీర్వాదములు మనకు అవసరమైయున్నవి. మనపై దేవుని ఉగ్రత ఉండగా మనం దేవుని కుమారులుగా వృద్ధిచెందలేము. కుమ్మరి తన చేతిలోని మంటికి ఒక అవకాశాన్ని ఇచ్చాడు.

*ఆహా, దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు. ప్రభువు మనస్సును ఎరిగిన వాడెవడు? ఆయనకు ఆలోచన చెప్పిన వాడెవడు?* *రోమా 11:33, 34.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. రోమా 9:16లో "ఇది" అనే పదంలో చేర్చబడినదేమిటి?
2. మనుష్యలందరిపై దేవుడు కరుణ చూపాల్సిన అవసరత ఏమిటి?
3. దేవుడు కోరుకొనువారిని కఠినపరచు ఆయనలో ఏ అన్యాయము ఎందుకు లేదు?
4. దేవుడు కోరుకొనువారిపై కరుణచూపు ఆయనలో ఏ అన్యాయము ఎందుకు లేదు?
5. "అహంకారముతో ఉన్న మానవుడు" అడ్డుకొనునట్లుగా చేయు రెండు ప్రకటనలు మన వాక్య భాగంలో ఉన్నాయి అవి ఏమిటి?
6. దేవుని కరుణను స్వీకరించడానికి ఫరో తిరస్కరించిన తర్వాత, దేవుడు అతడ్ని ఎలా వాడుకున్నాడు? ఫరోను వాడుకోవటంలో దేవుడు నీతిమంతుడేనా? ఎందుకు, లేదా ఎందుకు కాదు?
7. నేడు కొంతమంది ప్రజల హృదయాలను దేవుడు కఠినపరచడం సాధ్యమేనా?
8. మన వాక్యభాగంలో ఉన్న ముఖ్యాంశము ఏమిటి?
9. పైన ఉన్న ప్రశ్నకి మీరిచ్చిన ఈ జవాబును గూర్చి అపొస్తలుడైన పౌలు ఎలా ఉదహరించాడు?
10. పౌలు గుర్తించిన రెండు పాత్రలను లేదా దేవుని ఏర్పాటులో గల రెండు ఘటములను పేర్కొనుము.
11. ప్రతి వ్యక్తి ఒక ఘటముతో చేర్చబడియున్న ఇప్పటి స్థితికి సంబంధించిన ఎన్నిక ఎవరు చేస్తారు?
12. అన్యులు "వాగ్దాన సంబంధులైన పిల్లల"ని దేవుడు మొదట ఎప్పుడు ప్రకటించాడు?